# 'మందో భాగ్యుడు

## "తాగుడు నేర్చిన కుక్కను 'ఉస్కో' అంటే 'విస్కీ' అందట".

తాగుడే నిత్యకృత్యంగా ఉన్న విశ్వనాథం విక్రమ్ చెప్పే కథలు వినడానికి 'ఉస్సో' అనకుండా 'విస్సో' అంటున్నాడు.

విక్రమ్‌కి ఇది మరింత ఉత్సాహాన్నిచ్చింది.

ప్రతిరోజూ రాత్రిపూట విశ్వనాథం ఇంటి కొచ్చేటప్పుడు అతను తాగిన మందు వాసనని అర కిలో మీటరు నుంచే ఆల్సేషియన్‌లా పసిగట్టేది జానకి.

అయితే వారం రోజులుగా అలాంటి పరిస్థితి లేదు. 'వాసన వెయ్యని' 'మందు' ఈయనకి ఎక్కడ దొరికిందా?' అని ఆశ్చర్యపోసాగింది జానకి.

జానక్కి విశ్వనాథం మందు కొట్టకపోవటం మీద నమ్మకం కుదరకపోయినా విక్రమ్ మాటల మీదా, అతని పట్టుదల మీదా నమ్మకం ఉంది.

జానకి చెల్లెలు కనులకి వచ్చేవారమే పెళ్ళి. వంటవాణ్ణి మాట్లాడిపెట్టమని జానక్కి వాళ్ళ మ్మ కబురుపెట్టింది. జానకి విశ్వనాథానికి ఆ బాధ్యత అప్పగించింది. విశ్వనాథం ఆ పని వెంటనే విక్రమ్‌కి పురమాయించాడు.

"విక్రమ్! పక్క వీధిలో వంటల స్పెషలిస్ట్ సుందరయ్య ఉంటాడు. వెంటనే వాణ్ణి సిలక పట్టుకొని ఇక్కడికి ఈడ్చుకురా! మిగతా విషయాలు నేను మాట్లాడతాను" అన్నాడు.

విక్రమ్ వేగంగా వెళ్ళాడు.

మరో పావుగంటకి సుందరయ్య వచ్చాడు. వాడి సిలక మాత్రం విక్రమ్ చేతిలో లేదు. ఎవరి చేతిలోనైనా ఉండటానికి అతనికి సిలకే లేదు.

"ఏం బాబూ! పిలిచారట" అన్నాడు వాడు.

"ఏదు పీకలు కోసేవాడిలా ఉన్నాడు కానీ వంటలు చేసే వాడిలా లేడు" మెల్లగా విక్రమ్‌తో అంది జానకి.

"ఏం వంటలు చేస్తావోయ్?" అడిగాడు విశ్వనాథం.

"చికెన్ బిర్యాని, మటన్ బిర్యాని, చికెన్ ఫ్రై, చికెన్ మసాలా, జింజర్ చికెన్..." పెద్ద లిస్టు చదివాడు సుందరయ్య.

"నిన్ను బార్‌లో బిర్యానీ వండటానికక్కాదు పిలిచింది. పెళ్ళిలో విందుభోజనం వండటానికి'

వంటవాడితో మాట్లాడి, విషయం సెటిల్ చేసి పంపేశాడు విశ్వనాథం. ఇంటి పనుల్లో చాలా

అన్నాడు విక్రమ్ విరాగ్గా.

మళ్ళీ మరో లిస్టు చదివాడు వాడు. తన సర్వీసులో ఎవరెవరింట్లో అనేక సందర్భాల్లో ఏమేం వంటలు చేశాడో రుచులతో సహా వివరించి చెప్పాడు సుందరయ్య.

**–చొక్కాపు వెంకటరమణ**

"వీడు క్రితం జన్మలో కథలు రాసి ఉండాలి. వదువొస్తే ఈ జన్మలో కుక్కర్ కాకుండా కథకుడు అయ్యేవాడు. తెలుగు సినిమాలకు ఇతర భాషా చిత్రాల వీడియో లేసుకు చూసి చూసి క్రొత్త కథలు వండి పెట్టి ఉండేవాడు" అనుకుంది జానకి



వంటవాడితో మాట్లాడి, విషయం సెటిల్ చేసి పంపేశాడు విశ్వనాథం. ఇంటి పనుల్లో చాలా కాలం తర్వాత విశ్వనాథం శ్రద్ధ కనపరచటం జానక్కి ఆనందం కలిగించింది. ఆ విషయమే విక్రమ్‌తో అంది.

విక్రమ్ పెళ్ళున నవ్వాడు.

"ఇల్లలకగానే పండుగ కాదు. సున్నం వేయగానే పెళ్ళి కాదు. ఇంటి పనుల మీద శ్రద్ధ చూపుతున్నాడంటే 'మందు' పూర్తిగా మానేశాడనుకోవటానికి వీల్లేదు. ఇంకా కొంత కాలం చూద్దాం" అన్నాడు విక్రమ్.

★★ ★★ ★★ ★★

బార్‌లో ఎదురెదురుగా కూర్చున్నారు విశ్వనాథం, విక్రమ్. బేరర్ వాళ్ళిద్దర్నీ 'కేర్‌లెస్'గా చూసుకుంటూ పక్క టేబుల్ వేపు వెళ్ళిపోయాడు.

రోజూ వచ్చి 'మందు' కొట్టకుండా కథలూ, కబుర్లు చెప్పుకొని కాలక్షేపం చేస్తున్న వాళ్ళిద్దరూ బేరర్ దృష్టిలో బార్‌కీ, తనకీ ఉపయోగపడని 'ఉల్టాగాళ్ళ'లా అనిపించారు.

అది గమనించిన విశ్వనాథం బేరర్‌ని దగ్గరగా పిలిచాడు.

"ఏం సార్! విస్కీ తెమ్మంటారా?" అన్నాడు ముఖం వెలిగిపోతుండగా.

"వద్దు. రెండు కూల్ డ్రింక్స్ పట్రా!" అన్నాడు.

అతను వ్యంగ్యంగా విశ్వనాథం వేపు చూశాడు

"ఈ మాత్రం దానికి బార్‌కి రావటం ఎందుకు సార్, మీకు శ్రమ. కూల్ డ్రింక్స్ షాపు కెళ్ళొచ్చుగా!" గొణుక్కుంటూ వెళ్ళి రెండు కూల్ డ్రింక్స్ తెచ్చి టేబుల్ పగిలేలా శబ్దం చేస్తూ పెట్టి వెళ్ళిపోయాడు బేరర్.

"చూశావా విక్రమ్! మందు కొట్టకపోతే బేరర్ గాడికి కూడా ఎంత అలుసైపోయామో!" అన్నాడు విశ్వనాథం.

"గుడ్డి కన్ను తెరిచినా ఒకటే మూసినా ఒకటే" అలాగే బార్‌లో బేరర్‌గాడు మనల్ని గౌరవించినా ఒకటే, అలుసు చేసినా ఒకటే!" అన్నాడు విక్రమ్.

"నిజం చెప్పావు విక్రమ్. మనం తాగినా తాగకపోయినా వాడికి కావలసింది 'టిప్'. ఆ 'టిప్' సుల్తాన్ గాడికి చేతిలో టిప్ పడితే చాలు మన గౌరవానికి ఢోకాలేదు. సరే కథ మొదలెట్టు!" అన్నాడు విశ్వనాథం.

విక్రమ్ గొంతు సవరించుకొని కథ మొదలెట్టాడు.

జగన్నాథంకి మందు ధ్యాస ఎక్కువ. ఇందుమతికి విందు ధ్యాస ఎక్కువ. ఇందుమతి పెళ్ళి పార్టీలను, జగన్నాథం మందు పార్టీలను 'మిస్' చెయ్యరు.

ఇందుమతి విందుల గొడవలో పడి జగన్నాథం 'మందు' భాగ్యుడుగా మారి ఓవరాక్షన్ చేయటం గమనించలేదు. ఆ విషయం గమనింపులోకి వచ్చేసరికి పరిస్థితి చెయ్యిదాటిపోయింది.

"అర్జునుడు శివుణ్ణి పాశుపతాస్త్రం అడిగేడు సత్యభామ శ్రీకృష్ణుణ్ణి పారిజాతం తెమ్మంది.

సీతాదేవి రాముణ్ని బంగారులేడి కావాలంది. హరి శ్చంద్రుణ్ని ఒక్క అబద్ధం చెప్పమని అడిగాడు విశ్వామిత్రుడు''.

అలాగే జగన్నాథంను మందు మానమని ఇందుమతి బతిమాలింది.

ఇందుమతి విందులకు వెళ్ళటం మానేసింది గానీ జగన్నాథం'మందు' తాగటం మానలేదు.

రోజూ తప్పతాగి అర్ధరాత్రప్పుడు ఇంటికొచ్చి పడుకొనేవాడు. ఉదయం తొమ్మిదింటికి బద్ధకంగా లేచి ఇందుమతిని కంగారుపెట్టి తాను కంగారు పడుతూ హడావుడిగా తయారై ఆఫీసుకి పరుగెత్తేవాడు.

ఇలా బంగారం పాపలాంటి ఇందుమతిని కంగారుపాపని చేసేశాడు.

తెల్లారే ఆరు గంటలకు పాలపిల్ల వచ్చి తలుపు తట్టిన దగ్గర్నుంచి రాత్రి మళ్ళీ పడుకునే వరకూ ఇందుమతిదే చాకిరీ అంతాను.

ఇంటి దగ్గరున్నప్పుడు జగన్నాథం తన భార్యకు చిన్నచిన్న పనుల్లో సాయం వేయకపోయినా కనీసం గుర్రుపెట్టి నిద్రపోకుండా ఉంటే చాలు!



అన్ని సమయాల్లోనూ ఆడది పురుషునికి ఛాయలాగ వెన్నాడుతూ, ఉత్తేజపరుస్తూ ఉండకపోతే 'జగన్నాథ రథచక్రాలు నడవ్వు'.

విజయవంతంగా జగన్నాథ రథ సారథ్యాన్ని

నిర్వహించే ఇందుమతిలాంటి సత్యభామలు దొరికినప్పుడు జగన్నాథంలాంటి మగమహారాజులు అస్త్ర సన్యాసం చేసి ఆ రథం మీదే పడుకొని నిద్ర పోవటానికి ఇష్టపడతారు.

తన భర్తను మందు మత్తు, నిద్రమత్తుల నుంచి బైటికి తీసుకురావటానికి శతవిధాలా ప్రయత్నించిన ఇందుమతి జగన్నాథంతో తగాదా కూడా పెట్టుకుంది.

"మొగుడూ పెళ్ళాల దెబ్బలాటలకు ఎంటెర్‌టైన్‌మెంట్ టాక్స్ లేనట్లే — పోలీసు కేసులు కూడా లేవు"

విసిగి వేసారిన ఇందుమతి ఒక ఉపాయం ఆలోచించింది. ఒకరోజు రాత్రి పడుకోబోయే ముందు ఇందుమతి భర్త దగ్గరికి చేరి గోముగా "ఏమండీ! రేపు మన పెళ్ళి రోజు. మీరు రోజులాగా ఆలస్యంగా నిద్ర లేస్తే లాభం లేదు. తెల్లారే లేచి తలంటుపోసుకొని తయారవ్వాలి తెలిసిందా?" అని లాలనగా చెప్పింది.

'పెళ్ళిరోజు' అని వినగానే కొంచెం 'కిక్కు' దిగిపోయి, ఆ మాటలు జగన్నాథం చెవికెక్కి 'సరే'నన్నాడు.

అంతకు ముందు రోజే పాలపిల్లకి ఇవ్వాల్సిన డబ్బు లెక్క చూసి ఇచ్చేసి ఏదో చెప్పి పంపేసింది ఇందుమతి.

రెండో రోజు తెల్లారింది.

పాల మనిషి తలుపు తట్టిన శబ్దం వినిపించి ఇందుమతి కొద్దిగా కదిలింది.

"ఏమండీ ఆరుగంటలైంది. లేవండీ. కాస్త వెళ్ళి పాలు తీసుకోండీ!" అంది నిద్ర మత్తులో నుండే.

రెండు మూడు సార్లు మూలిగి మెల్లగా లేచి వెళ్ళి పాల గిన్నె తీసుకొని జగన్నాథం తలుపు తీశాడు.

ఆరోజెందుకో పాల పిల్ల రాలేదు.

ఓ ఇరవై ఏళ్ళ కుర్రాడు నవ్వుతూ నిలబడి ఉన్నాడు గుమ్మంలో.

"సార్! పాలు పోయించుకోండి!" అన్నాడు.

"రోజూ వచ్చే పిల్ల ఏమయింది?" అనుమానంగా అడిగాడు జగన్నాథం.

"అది నా చెల్లెలే నండీ! ఈ రోజు నుంచీ అది రాకూడదు. ఇక నుంచీ నేనే వస్తాను" అంటూ పాలు గిన్నె అందించి జగన్నాథం బుగ్గ మీద గట్టిగా ముద్దెట్టుకున్నాడు ఆ కుర్రాడు.

జగన్నాథం ఒక్క క్షణం నిర్ఘాంతపోయాడు.

"ఏమిటిది?" అన్నాడు తేరుకొని.

"ఇది అన్ని ఇళ్ళలోనూ మామూలే నండీ" అన్నాడు కుర్రాడు చిన్నగా నవ్వుతూ

"మీ చెల్లి ఇలాగే అందర్నీ ముద్దెట్టుకొనేదా?" విచిత్రంగా చూస్తూ అడిగాడు జగన్నాథం.

## 'విస్కీ'ంచని కబుర్లు

'విక్రమూర్ఖుడి విస్కీ కథలు' శీర్షిక కొత్తతరహాగా ఉందంటూ దీనిలో నాడే ప్రతిసామెత ఎంతో రసవత్తరంగా ఉండి మళ్ళీ మళ్ళీ గుర్తు చేసుకొని మనసారా నవ్వుకొనేలా ఉన్నాయంటూ అనేక మంది ఉత్తరాల వర్షం కురిపిస్తున్నారు. ఈ కథలకు తగినట్లు ఆర్టిస్టు ఆనంద్ వేస్తున్న బొమ్మలు చాలా బాగున్నాయని కూడా మెచ్చుకుంటూ ఉత్తరాలొస్తున్నాయి. అందరికీ నా ధన్యవాదాలు.

చాలా మంది కూపన్లు జతచేసి స్లోగన్స్‌లాంటి కామెంట్స్ పంపారు. వాటిలో అయిదు ఎంపిక చేసి ఈవారం ఇస్తున్నాం వాళ్ళకి 'గాలం' కథల సంపుటి పంపుతున్నాం.

మీ
'వా'

★ "ప్రభుత్వం సారా నిషేధిస్తే — ఈ శీర్షిక విక్కర్ల రెక్కలు విరగ్గొట్టేలా ఉంది".
—చింతపట్ల ఈశ్వర్జున, హైదరాబాద్

★ విస్కీ కథల కొసమెరుపులు — కడుపుబ్బ నవ్వించే చెళుకులు
—మంతెన సత్య, ఆసిఫాబాద్

★ "వాక్కాపు శీర్షిక — నిక్కమైన నవ్వుల శిఖ"
—బి.విజయ, తిమ్మాపూర్

★ విస్కీ కథల్లో ఒక్కొక్క సామెత — చక్కనైన మొదడుకి 'మేత'
—సి.మధు, హైదరాబాద్

★ "విస్కీ కథలు — మత్తు వదులు"
—ఆర్.శేషుబాబు, విజయవాడ

(మీకు 'గాలం' పుస్తకం అందినట్లుగా మాకు తెలిపితే సంతోషిస్తాం.)

"ఆ ఎవరైనా ఇది పద్ధతే లేండి. ఇందుకు ఇష్టపడ్డవారే మా దగ్గర పాలు పోయించుకుంటారు" అని చెప్పి ఆ కుర్రాడు గబగబా వెళ్ళిపోయాడు.

జగన్నాథం సీరియస్‌గా ఆలోచిస్తూ పాలగిన్నె లోపలికి తెచ్చాడు. ఇందుమతి 'మంద'మతిలా ఇంకా నిద్రపోతూనే ఉంది.

ఓసారి తన బుగ్గ తడుముకున్నాడు జగన్నాథం

రెండో రోజు తెల్లవారుజామున పాలవాడి తలుపు తట్టినప్పుడు వినగానే కోపంతో ... మీద కొట్టినట్లయి తటాల్న పక్క మీంచి లేచి పాలగిన్నెతో సహా పరుగెత్తాడు జగన్నాథం.

ఆరోజు నుంచి ఏనాడూ ఇందుమతిని పాలు పోయించుకోనేందుకు ... లేవనివ్వలేదు జగన్నాథం.


విక్రమ్ కథ చెప్పటం పూర్తయింది.

విశ్వనాథం మనసారా నవ్వుకున్నాడు.

ఆ తరువాత నుంచి ఎవరూ ఆంక్షలు పెట్టకుండానే ఆరుగంటలకే లేవటం జగన్నాథంకి అలవాటయి ఉంటుంది. అలా లేవటానికి రాత్రిపూట త్వరగా పడుకోంటూ, అలా పడుకోనేందుకు క్రమంగా తాగుడు కూడా మానేసి ఉంటాడు. ఔనా విక్రమ్!" అన్నాడు విశ్వనాథం

"కరెక్ట్. సరిగ్గా చెప్పారు. ఇక వెళ్దామా" అంటూ లేచాడు విక్రమ్. విశ్వనాథం అతని వెంట బార్ బైటికి నడిచాడు.

'మందు' కొట్టినంత మాత్రాన పార్టీ పూర్తయినట్టు కాదు. దానికి తోడు సరైన **'ఫుడ్డు' అంటే మారు 'బలం' కడుపులోకి పడితేనే పార్టీ ఇచ్చినవాడికీ, పుచ్చుకున్నవాడికీ తృప్తి. వచ్చేవారం 'మందు' మార్బలం** కథ మీకు గొప్ప 'లాఫ్' షాక్ ఇస్తుంది. ◆



**రచనలు**

**భార్య:** ఏమండీ, కుంపటి అంటించటానికి, పుల్లలు అయిపోయినాయి.

**భర్త:** అయితే పిల్లలకి పరీక్షలు పెడతా ఉండు.

**భార్య:** ఎందుకులేండి, వాళ్ళని ఇబ్బంది పెట్టడం, మీరు పత్రికలకి పంపిన రచనలు తిరిగి వస్తాయి లేండి, అప్పుడే వంట చేస్తా.

- డి. విజయలక్ష్మి, చిరివాడ.